జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 9 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5



# 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

- అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి
- జిల్లాలో ఎక్కడా గన్నీ సంచుల కొరత లేదు
- ధాన్యం కొనుగోలు కోసం గన్ని సంచుల సరఫరాపై పత్రిక ప్రకటన విడుదల చేసిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ధాన్యం కొనుగోలుకు అవసరమైన మేర గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని,ప్రతిపాదనలు పంపిన 48 గంటల లోపు కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు సరఫరా చేస్తున్నామని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ -2025 ధాన్యం కొనుగోలుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల

మిగతా 2 లో...





# నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు

2 లో..

- ఇటుక బట్టి లలో మగ్గిపోతున్న చిన్నారులు...
- అధికారులు పట్టింపేది?

నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు మండల సమీపంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలు, మండలంలోని పలు గ్రామాల పరిధిలో కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మండల సమీపంలో కొన్నేళ్లుగా పెద్దఎత్తున ఇటుకబట్టీలు నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇటుకబట్టీల ఏర్పాటుకు పలు శాఖల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టించుకోవడంలేదు. సంబంధిత అధికారులు కుమ్ముక్కవడంతో ఈ దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు.

● ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి



# జోరుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం

**నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా తుమ్మల,మట్టా ప్రచారం**

**సత్తుపల్లి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు అందించే అభివృద్ధి,సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలలో బరిలో ఉన్న అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గడపగడపకు తిరుగుతూ,వాకర్స్ ను కలుస్తూ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ, హస్తం గుర్తుపై ఓటు వేస్తేనే అభివృద్ధికి ఇబ్బంది ఉండదని, కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన

మిగతా 2 లో...


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు



జయవిలాసిని డెవలపర్స్ సిఎండి డాక్టర్ కుంచపు రాంబాబు.



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జనరంజక పాలనను అందిస్తూ వారికి అవసరమైన ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు చేపడుతూ పాలనపై తనదైన ముద్ర వేసి పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ అందరి మన్ననలు, దీవెనలు,అందుకుంటున్న తమ ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా జయవిలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కుంచపు రాంబాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధముగా ప్రజా రంజక పాలనలో నిత్యం ప్రజల సంక్షేమమే ఊపిరిగా బ్రతుకుతూ సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే కొనసాగిస్తూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ముఖ్యమంత్రి పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ కుంచపు రాంబాబు ఆకాంక్షించారు.


# నవీన్ యాదవ్ గెలుపుతోనే బిజెపి, బి.ఆర్.ఎస్ కు బుద్ధి రావాలి : ఎమ్మెల్యే రాగమయి

**ఇందిరమ్మ రాజ్యంతోనే సామాన్యులకు భవిష్యత్తు**



**సత్తుపల్లి, నవంబర్ 8 (ప్రజాజ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన ఆయనను గెలిపిస్తే బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీకి బుద్ధి వస్తుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. జూబ్లీహిల్స్ లోని ఎర్రగడ్డ దగ్గర దళిత ఐక్యవేదిక ఏర్పాటు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ,ఎస్టీ,బీసీలకు ఒక వేదికను ఏర్పాటు చేసి ముఖ్య పదవులను దళితులకు ఇవ్వటం ఇందిరమ్మరాజ్యం తోనే సాధ్యమైందని వివరించారు.గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం ఫామ్ హౌస్ కి సరి పోయిందని, ఉప ముఖ్యమంత్రి రాజయ్య ఇచ్చి మళ్లీ తీసేసుకున్నారని, మన సీఎం రేవంత్ రెడ్డి అలాంటి వ్యక్తి కాదని ఐదు ముఖ్యమైన పదవులు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ రాజ్యానికి సాధ్యమైందని అన్నారు. ఈనెల 11న జరిగే ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ ని గెలిపిస్తే అభివృద్ధి చురుకుగా జరుగుతుందని, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తు పై వేసి, మంచి మెజారిటీ ఇచ్చి,అభివృద్ధికి దోహదపడాలని దళితులను వేడుకొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## జోరుగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం

(మొదటి పేజీ తరువాయి...)

తర్వాతే ప్రతి నిరుపేద అభివృద్ధి చెందుతున్నారని,ప్రజలకు తెలియజేశారు. ఇంటింటికి వెళుతూ కాంగ్రెస్ అందించే సంక్షేమ పథకాలను అందరికీ వివరిస్తూ,ఓటు పై అవగాహన కల్పించారు. కాంగ్రెస్తోనే అభివృద్ధి సంక్షేమం,సులువు అవుతాయని తెలియజేశారు. ఈనెల 11 జరిగే ఉప ఎన్నికలకు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ ఓట్లు నవీన్ యాదవ్ కు వచ్చే విధంగా ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని,గెలిపించాలని కోరారు. ఆయన వెంట సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, దీపక్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## 48 గంటల్లో గన్ని సంచుల సరఫరా

(మొదటి పేజీ తరువాయి...)

వద్ద అవసరమైన మేర గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టడం జరిగిందని అన్నారు.ధాన్యం కొనుగోలు అవసరాలకు మాత్రమే గన్ని సంచులు అందించడం జరుగుతుందని,రైతుల ఇంటి వద్దకు గన్ని సంచులు ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 9 లక్షల 71 వేల 500 గన్ని సంచులు పంపిణీ చేశామని అన్నారు. గన్ని సంచుల కోసం కొనుగోలు కేంద్రాలు ఇండెంట్ పెట్టిన 48 గంటల లోగా సరఫరా చేస్తున్నామని, గన్ని సంచులకు జిల్లాలో ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పాలేరు ఆర్సి నవంబర్ 08 ప్రజాజ్యోతి:** కూసుమంచిలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇళ్లులేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు ఇవన్నీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువస్తున్న మార్పుల సంకేతాలని పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సంక్షేమ పాలన రాష్ట్రంలో అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు

- ఇటుక బట్టి లలో మగ్గిపోతున్న చిన్నారులు...
- అధికారులు పట్టింపేది?

**నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు మండల సమీపంలో నిర్వహిస్తున్న ఇటుక బట్టీలు, మండలంలోని పలు గ్రామాల పరిధిలో కొంతకాలంగా నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే.. మండల సమీపంలో కొన్నేళ్లుగా పెద్దఎత్తున ఇటుకబట్టీలు నిబంధనలకు విరుద్ధంగా యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఇటుకబట్టీల ఏర్పాటుకు పలు శాఖల అధికారుల నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉన్నా అవేమీ పట్టించుకోవడంలేదు. సంబంధిత అధికారులు కుమ్మక్కవడంతో ఈ దందా మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు.**

**ఖమ్మం రూరల్, ప్రజాజ్యోతి**

### కరువైన పర్యవేక్షణ

ఇటుక బట్టీలకు ఉపయోగించే కలప, మట్టి, విద్యుత్, పొల్యూషన్ కోసం బట్టీల నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. బట్టీలలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి వెట్టిచాకిరి చేయించుకుంటుండగా, కొన్ని చోట్ల బడికి వెళ్లి అక్షరాలు దిద్దవలసిన వయసులో పిల్లలతో కూడా వెట్టి చాకిరి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వక పోగా, బట్టీల వద్దే అరకొర సౌకర్యాల మధ్య జీవనం సాగిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. బట్టీలు పట్టాభూముల్లోనే అన్ని రకాల అనుమతులతో నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుకబట్టీలపై మైనింగ్ అధికారులకు పలువురు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా విద్యాప్రధాత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు

- విద్యార్థుల సమక్షంలో యస్.బి.ఐ.టి, ఆర్.జె.సి. విద్యా సంస్థల అధినేత సంబురాలు





**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక అక్షరానికి అక్షర రూపం ఇచ్చిన ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ జన్మదిన వేడుకలు శనివారం యస్.బి.ఐ.టి కళాశాల ప్రాంగణంలో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మంలో విద్యాసంస్థలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంజనీరింగ్ విద్యను దగ్గర చేసి ఎందరి జీవితాలనో తీర్చి దిద్దారని కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, అధ్యాపకులు కొనియాడారు. కేవలం విద్య మాత్రమే సామాన్యుల జీవితాలను మార్చగలదని నమ్మి ఒక సాధారణ అధ్యాపకునిగా తన ప్రస్థానాన్ని ఆరంభించి ఎన్నో అవరోధాలను, ఇబ్బందులను అధిగమించి జూనియర్, డిగ్రీ కళాశాలలను స్థాపించడం జరిగిందని కృష్ణ తెలిపారు. వ్యవస్థాపక భాగస్వామిగా స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలను 2003 సంవత్సరంలో ఆరంభించినపుడు భారత స్వర్ణోత్సవాల సందర్భంగా కళాశాల పేరు స్వర్ణభారతి ఇంజనీరింగ్ కళాశాలగా నామకరణం చేయడం జరిగిందని, 2019లో యస్.బి.ఐ.టి, చైర్మన్ గా పూర్తి భాద్యతలు చేపట్టిన తరువాత, ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో 100 శాతం అడ్మిషన్స్ సాధించడమే కాకుండా ప్రతిష్టాత్మక యు.జి.సి. అటానమస్ తో పాటు న్యాక్ ఏ+ గ్రేడ్ సాధించి ఖమ్మం జిల్లాకే తలమానికంగా చేసారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా విద్యాసంస్థలను ఏర్పాటు చేసారని కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.తన నమ్మకాన్ని ఏమాత్రం ఒమ్ము చేయకుండా తమ విద్యార్థులు వివిధ శాఖలలో, హోదాలలో స్థిరపడటం తనకు ఆనందాన్ని ఇస్తుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ప్రయోజకులై ఉన్నత స్థాయిలో ఎదిగిన ప్రతి రోజు తనకొక వేడుకేనని కృష్ణ అభిప్రాయపడ్డారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ నేర్పించిన క్రమశిక్షణ మన భవిష్యత్తుకు ఒక దిక్సుచిలా ఉపయోగపడుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. క్రమశిక్షణ కలిగిన జీవితమే విలువైన జీవితమని వారు అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యను వ్యాపారంలా కాకుండా ఒక తపస్సు లా నిర్వహిస్తున్న కృష్ణను అందరు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడితే విజయం చేరువవుతుందనటానికి చైర్మన్ కృష్ణ ఒక ఉదాహరణ అని వారు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు,అధ్యాపకులు, హెచ్.ఒ.డి.లు, డైరెక్టర్ల సమక్షంలో గుండాల కృష్ణ కేక్ కట్ చేసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి గెలిపే ధ్యేయంగా పని చేస్తున్న మండల నాయకులు



**కారేపల్లి, నవంబర్ 8, ప్రజాజ్యోతి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపి దేంగా జూబ్లీహిల్స్ నియోజక వర్గం పరిధిలో వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకుతో కలిసి సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని మధురానగర్ లో మండల నాయకులు ప్రసారం చేస్తూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఓటర్లను చైతన్యపరి చారు. కాంగ్రెస్ అభ్యర్థి తప్పక అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని వారు పేర్కొన్నారు. ఈ ప్రసాద ఈ ప్రసార కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ఉసిరికాయ పెల్లి మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** 11వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు వైరా స్థానిక టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఎస్.జూనియర్ కళాశాల బాలికలు లో ఘనంగా నిర్వహించబడ్డాయి.శనివారం ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు, ఆటల ప్రాముఖ్యతను వివరించారు.విజయం సాధించాలనే ప్రయత్నం చేయాలని,అపజయంలోనూ ధైర్యంగా ఉండాలని, జీవితంలో ధైర్యం ఎప్పుడూ వదిలి పెట్టకూడదని విద్యార్థులకు సూచించారు. లక్ష్య సాధనలో కృషి,నిబద్ధత, పట్టుదల ఎంతో ముఖ్యమని వివరించారు.ఈ సందర్భంగా అండర్-14, 17,19 విభాగాల్లో గెలిచిన విజేతలకు,రన్నర్ అప్స్‌కు బహుమతుల ప్రదానం చేశారు.ప్రతి విద్యార్థి భాగస్వామ్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్,పి.ఈ.టి. లను, స్కూల్ టీమ్ కృషిని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మల్టీ జోనల్ అధికారి కె.అలివేలు,డిసిఓ ఎం.రాజ్యలక్ష్మి,స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.సమత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మినీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలును ప్రారంభించిన మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నాగరాజు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు ఎర్రుపాలెం మినీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బండారు నరసింహారావు శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు ముల్పూరి శ్రీనివాసరావు వ్యవసాయ శాఖ అధికారులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేమిరెడ్డి అనురాధ, యన్నం పిచ్చిరెడ్డి గుడేటి బాబురావు ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేక్ ఇస్మాయిల్ కంచర్ల వెంకట నరసయ్య కోటపాటి పాండురంగారావు సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్లు యల్లమందల శివన్నారాయణ మండల పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తల్లపురెడ్డి నాగిరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు పంబి సాంబశివరావు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జానీ భాష మండల గాంధీ పదం కన్వీనర్ రావూరి నాగబాబు మాజీ సర్పంచులు మొగిలి అప్పారావు గుర్రాల పుల్లారెడ్డి పురుషోత్తం రాజు కాంగ్రెస్ నాయకులు సామినేని చెన్నకేశవ రావు యల్లమందల రామారావు యల్లమందల నాగేశ్వరరావు నాగిరెడ్డి శ్రీనివాసరావు ఎం నారాయణ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు నంద్రు జనార్దన్ రావు బొర్రా నారాయణ దేవరకొండ చిరంజీవి దేవరకొండ రవి దేవరకొండ ఏడుకొండలు ఎం వెంకయ్య మేరీ చెన్నయ్య రైతులు పాల్గొన్నారు

# ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు.



**కారేపల్లి, నవంబర్ 8, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం సింగరేణి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదములో ముందంజలో ఉంచాలని అందుకు ఆయనకి ఆయురారోగ్యాలు, ప్రజల దీవెనలు మెండుగా ఉండాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షాది ఖానా చైర్మెన్ షేక్ షఫీ, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి యువనేత షేక్ మజీద్ పాషా (షేరు), టౌన్ ప్రెసిడెంట్ పొలగని శ్రీనివాస్ రావు, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, మాజీ సర్పంచ్లు కుర్సం సత్యనారాయణ, గూగులోత్ పద్మ మంగ్య నాయక్, వాణిజ్య శాఖ జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్ మానియార్,ఆదేర్ల రాములు, సయ్యద్ చాంద్ పాషా, షేక్ శాంషొద్దీన్, ఎండీ యాకూబ్ అలీ, తోగరు శ్రీను, మల్లేష్ యాదవ్, షేక్ జావీద్ పాషా, షేక్ అజమ్, షేక్ సికిందర్, షేక్ సైఫ్, షేక్ కైఫ్, షేక్ ఫిరోజ్ ఖాన్, వడ్లకొండ సాంబ, షేక్ తౌసీఫ్,కిరణ్ లడ్డు తదితరులు పాల్గొన్నారు

# తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రాష్ట్ర రథసారథి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆరాధ్య దైవం ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు క్యాంపు కార్యాలయంలో యువనాయకులు తుమ్మల యుగంధర్ అన్న ముఖ్యాతిధిగాఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఐ ఎన్ టి యు సి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తదనంతరం సత్యసాయి వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు ,బ్రెడ్ ,కూరగాయలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ తో పాటు ఎఎంసీ చైర్మెన్ హనుమంతరావు , ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు ,నాగండ్ల దీపక్ చౌదరి , మిక్కిలినేని నరేంద్ర చౌదరి ,నారాల నరేష్ మోహన్ నాయుడు ,దీప్ల నాయక్ , దేవ్ సింగ్ , బాణాల లక్ష్మణ్ ,కార్పొరేటర్లు రాపర్తి శరత్ ,మందడపు మనోహర్ ,అష్రీఫ్ మహమ్మద్ ,కోటి ,బోజెడ్ల సత్యనారాయణ , పుల్లారావు నాళం సతీష్ , ధనాల రమణ ,బొమ్మ ఉదయ్ , కుక్కల మహేష్ , ఆర్కె నాయుడు , ఐ ఎన్ టి యు సి నగర ఉపాధ్యక్షులు ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఫజల్ ,కేంబసార్థి నాగేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి రమణ పోతగాని మహిళా కాంగ్రెస్ నాయకులు ఊరుకొండ చంద్రిక. మంగ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేసిన జిఎం శ్రీనివాస్

- **సింగరేణి ఆధ్వర్యంలో 135మందికి బ్యాగులు బుక్స్ పంపిణీ**



**సత్తుపల్లి నవంబర్8(ప్రజా జ్యోతి )** సింగరేణి సత్తుపల్లి ఏరియాకి ప్రప్రదంగా ఎంపికైన జనరల్ మేనేజర్ చింతా శ్రీనివాస్,ఏ.జి.ఎం నరసింహారావు ఆధ్వర్యంలో కిష్టారం ప్రాథమిక పాఠశాల,కిష్టారం ఎస్ సి కాలనీ పాఠశాల, అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 135 విద్యార్థులకు సుమారు రూ..1,86,000 రూపాయలు విలువగల నోట్ పుస్తకాలు,స్కూల్ బ్యాగులు, షూ,బెల్ట్, టై, సాక్సులు మొదలైనవి వితరణగా శనివారం అందజేశారు.ఈ సందర్భంగా సింగరేణి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యకు ద్రోహదపడే కార్యక్రమాలు నిర్వహించడంలో తన వంతు సహాయం అందజేస్తానని, ప్రభావిత ప్రాంతం విద్యార్థిని, విద్యార్థులు సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు వినియోగించుకొని,ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాస్,మాధవి, భాస్కరరావు, పెద్దలు నరుకుల్ల రవి, గుడ్లూరి జనార్ధన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జీ వెంకటరమణ ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఎంపిక



**పాలేరు ఆర్సి నవంబర్ 8 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం గురవాయిగూడెం తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు , పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు గిలకత్తుల వెంకట రమణను పీఆర్టీయూ పత్రిక ఎడిటోరియల్ బోర్డు సభ్యుడిగా ఎంపిక చేస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి భిక్షం గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జీవీ రమణ మాట్లాడుతూ... తనను వెన్నుతట్టి ప్రోత్సహించిన పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు మోత్కూరి మధు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల వెంకట్ నర్సయ్య , మాజీ అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, పిఆర్టియు అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , ప్రధాన కార్యదర్శి రంగారావు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం, ప్రజాజ్యోతి** ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అనుముల కృష్ణారావు తలపు రెడ్డి నాగిరెడ్డి శ్రీనివాసరెడ్డి మొగిలి అప్పారావు షేక్ ఇస్మాయిల్ దేవరకొండ శ్రీనివాసరావు షేక్ బాషా దేవరకొండ బాబు రావు దేవరకొండ ఏడుకొండలు కృష్ణంరాజు చిరంజీవి తదితర నాయకులు ఆత్మ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# కుర్నవల్లి గ్రామంలో సిద్ధి వరి రకం లో క్షేత్ర దినోత్సవం..



**తల్లాడ, నవంబర్ 8 (ప్రజాజ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో నాణ్యమైన విత్తనం (క్యూ ఎస్ ఇ వి )లో భాగంగా ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామం రైతు ఐలూరి. కోటిరెడ్డి వరంగల్ 44 ( సిద్ధి ) రకం వరి సాగు చేపట్టడం జరిగింది. ఈ రకం చౌడును మరియు ఉల్లికోడును తట్టుకొనే సన్నగింజ రకం. అన్నం మంచి నాణ్యత కలిగి వానా కాలం సాగుకు అనుకూలమైన రకం. ఈ రకం వరిని సాగు చేస్తున్నందుకు రైతు హర్షం వ్యక్తం చేస్తూ రాబోయే వానాకాలంలో ఇతర రైతులకు కూడా విత్తనాలు పంపిణీ చేసి గ్రామంలో పెద్ద ఎత్తున ఈ రకం సాగయ్యే విధంగా రైతులు సన్నద్ధం అవుతున్నారని రైతు తెలియజేశారు. ఈ క్షేత్ర దినోత్సవం కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట అసోసియేట్ డీన్ డా. జె . హేమంత్ కుమార్ గారు, కె వి కే, వైరా శాస్త్రవేత్తలు డా.చైతన్య, డా.టి.పావని వివిధ గ్రామాల నుండి వచ్చిన అభ్యుదయ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మధిర మండల అధ్యక్షుడిగా బండారు నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక




**మధిర, ప్రజాజ్యోతి** మధిర మండలం యుటిఎఫ్ అధ్యక్షుడిగా బండారు నాగరాజుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు శనివారం మధిర టివిఎం హైస్కూల్లో జరిగిన మండల స్థాయి విస్తృత సమావేశంలోఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ. వినోద్ రావు ఆధ్వర్యంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మధిర మండలం యుటిఎఫ్ కార్యవర్గం అధ్యక్షులు – బండారు నాగరాజు ప్రధాన కార్యదర్శి – ఇర్రి వీరయ్య ఉపాధ్యక్షులు – షేక్ ఇబ్రహీం కాజా సునీత కోశాధికారి బైర్ల చెన్నయ్య కార్యదర్శులు జిబిఎంఎస్ రాణి షేక్ లాల్ అహ్మద్ ఊట్లకొండలరావు మల్లా రాజు పఠాన్ బాజీఖాన్ లంక నాగేశ్వరరావు బొబ్బిళ్ళ పాటి రమేష్ బాబు దోరెడ్ల కవిత నిమ్మగడ్డ గోపీచంద్ గద్దం విజయలక్ష్మి ఆడిటర్ పెంటి రాంబాబు ప్రత్యేక ఆహ్వానితులు డి. మహేంద్ర కుమార్ చేదే రాణి కె. ఆదాము ఎన్నికల అధికారులుగా జిల్లా కార్యదర్సులు అనుమోలు కోటేశ్వరరావు, జి.రామ కృష్ణ వ్యవహరించారు ఇదే సమావేశంలో యుటిఎఫ్ స్కూల్ కాంప్లెక్స్ కార్యవర్గాన్ని కూడా ఎన్నుకోవడం జరిగింది ఏకగ్రీవంగా ఎన్నికైన స్కూల్ కాంప్లెక్స్ శాఖలు టివిఎం జి హెచ్ ఎస్ కాంప్లెక్స్ కన్వీనర్ ఎన్ స్వప్న కో కన్వీనర్స్ టి స్వాతి డి. శివాజీ జిహెచ్ఎస్ సిరిపురం కాంప్లెక్స్ కన్వీనర్ కె శోభారాణి కో కన్వీనర్స్ పిట్టల రాము చిలక ఆనంద్ సునీల్ కుమార్ జడ్పీహెచ్ఎస్ మధిర హెచ్ఎం కాంప్లెక్స్ కన్వీనర్ కమర్తపు వెంకటేశ్వర్లు కో కన్వీనర్స్ జి భూలక్ష్మి పోతినేని రాజేష్ జడ్.పి.హెచ్.ఎస్ మాటూర్ కాంప్లెక్స్ కన్వీనర్ ఎస్ కృష్ణ ఆంజనేయులు కో కన్వీనర్స్ కె. సుజాత ఎన్. శిరీష వాణి

# హైదరాబాదులో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మధిర ఆర్యవైశ్య విలేకరులకు ఘన సన్మానం





**మధిర ప్రజా జ్యోతి** సికింద్రాబాద్ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో శనివారం నాడు కాకగూడ సికింద్రాబాద్ నందు తెలంగాణ స్టేట్స్ ఆర్యవైశ్య విలేకరులను, యూట్యూబ్, సోషల్ మీడియా ప్లాట్ఫారం యూట్యూబ్, యాప్ ఆధారిత న్యూస్ డైలీలలో పాత్రికేయులుగా కృషి చేస్తున్న జర్నలిస్టులకు, వీడియో షూట్ , వీడియో ఎడిటింగ్ అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్లా రామకృష్ణ గారు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ దోసపాటి వెంకటేశ్వరరావు గారు,మధిర ఆర్యవైశ్యులలో మన తెలంగాణ దినపత్రిక నియోజకవర్గ ఇన్చార్జి నాళ్ళ శ్రీనివాస్ రావు, మన తెలంగాణ రూరల్ రిపోర్టర్ చారు గుండ్ల నరసింహమూర్తి నీ ఘనంగా సన్మానించారు. హైదరాబాదులో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం పొందిన మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు సహాయ కార్యదర్శి చారు గుండ్ల నరసింహమూర్తి కి మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు GV అరుణ్ మరియు ప్రెస్ క్లబ్ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థులకు పాఠశాల భవిష్యత్‌కు పునాది కావాలి..

- హైకోర్టు అడ్వకేట్ జోసెఫ్ పసల..



**తల్లాడ(ఏన్కూరు), నవంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నతస్థానంలో స్థిరపడే విధంగా పాఠశాల విద్య పునాదిగా ఉండాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్, ప్రముఖ వక్త జోసెఫ్ పసల ఉపాధ్యాయులకు సూచించారు. తిమ్మారావుపేట సెయింట్‌మేరీస్ హైస్కూల్‌లో శనివారం ఇన్నోవేషన్, నాయకత్వం, విద్యాప్రమాణాలు పెంపుదల అంశాలపై ఒక్కరోజు సెమినార్, వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త జోసెఫ్ పసల పలు అంశాలను ప్రదర్శనగా వివరించారు. పాఠశాల స్థాయిలోనే పిల్లలు చక్కటి విజ్ఞానవంతులుగా ఎదగాలని ఆ దిశగా ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తమ పిల్లలుగా భావించి వారి బంగారు భవిష్యత్‌కు మార్గనిర్దేశకులుగా ఉండాలన్నారు. పదేళ్లపాటు పాఠశాలలో చదివిన విద్యార్థి ఎక్కడకు వెళ్లినా క్రమశిక్షణ, విలువలు, సత్ప్రవర్తన, విధేయత ఉండే విధంగా తీర్చిదిద్దాలని, ఆ విధంగా చదువుకున్న పాఠశాలకు మంచి పేరు వస్తుందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించే విధంగా శిక్షణ ఇవ్వాలని, తరగతి గదికే పరిమితం కాకుండా భాహ్య ప్రపంచాన్ని చూపించాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ ప్రతిభను విద్యాబోధనలో చూపిస్తూ పాఠశాల ప్రత్యేకతను చాటాలన్నారు. కలలు కనడంతోపాటు వాటిని సాకారం చేసుకునే విధంగా చిన్నతనం నుంచి స్ఫూర్తి నింపాలన్నారు. తల్లిదండ్రులకు కూడా తమ పిల్లల్లో ఉన్న ప్రతిభను వివరిస్తూ ప్రోత్సహించే విధంగా చైతన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిస్టర్ విజయసుశీల, సుపీరియర్ సిస్టర్ మెర్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఐటీయు మండల కమిటీ ఎన్నిక

- మండల కన్వీనర్ గా మల్లూరు ఎన్నిక







**వేంసూరు, నవంబర్ 8 (ప్రజా జ్యోతి):** ఖమ్మంజిల్లా వేంసూరు మండల కేంద్రంలోని ఎర్ర రామయ్య భవన ప్రాంగణంలో సీఐటీయూ మండల 08 వ మహాసభ జరిగిన విషయం పాఠకులకు విదితమే.అనంతరం మండల నూతన కన్వీనింగ్ కమిటీను 19 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు మీడియాకు ప్రకటన విడుదల చేశారు.నూతన కన్వీనర్ గా తిరిగి మల్లూరు చంద్రశేఖర్,కో కన్వీనర్లుగా షేక్ ఇబ్రహీం,వరకా సుశీల లను ఎన్నుకున్నారు.కన్వీనింగ్ కమిటి సభ్యులుగా జీవమ్మ, స్వాతి,శేషయ్య,పద్మ,బిట్ర మధుసూదన్ రావు,కొంగల పుల్లమ్మ,పింగళి కృష్ణవేణి,షేక్ గౌసుద్దీన్,డంకర శ్రీను, సాధు శరత్ బాబు,బొందల యాకోబు,పరసా అప్పారావు,సుగుణరావు, బింగి వేణు, షేక్ భాజీ,కిస్టా కొండయ్య లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన కన్వీనర్ మల్లూరు మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న కార్మికులకు అండగా ఉంటూ కార్మిక పోరాటాలకు కమిటీ సహకారంతో పదును పెడతానని సీఐటీయూ ఖ్యాతిని పెంపొందిస్తానని తెలిపారు.

# దళారుల చేతుల్లో పత్తి రైతులు

- అధికారుల నిర్లక్ష్యానికి బలైన తిరుమలాయపాలెం రైతంగం.



**తిరుమలాయపాలెం, నవంబర్ 8, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలంలోని పత్తి రైతులు ఈ సీజన్లో తీవ్ర ఆందోళనలో ఉన్నారు ఆరు నెలల క్రితమే పంటలు వేసినప్పటికీ ఇప్పటికీ పంట నమోదు చేయకపోవడంతో రైతులు అధికారులు చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. రైతులు పంట వేసి ఇంతకాలం అవుతుంది కానీ ఎవరు పత్రాలు సరిచూడటం లేదు నాలుగు సంవత్సరాల క్రితం వేసిన పంట వివరాలు నేటికీ రికార్డులో ఉన్నాయని నూతన పంటలు వివరాలు నమోదు చేయకపోవడం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకా కొంతమంది వ్యాపారస్తులు దళారులు రైతుల నిరుత్సాహ పరిస్థితిని ఆసరుగా తీసుకొని తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్ ధర కంటే క్వింటాలుకు 200 నుంచి 300 తక్కువగా ఇచ్చిన వేరే మార్గం లేక విక్రయిస్తున్నారు. పంట నమోదులో ఏఈఓ విభాగం వల్ల నిర్లక్ష్యం కొనుగోలు కేంద్రాల సమయపాలనలో లోపాలు మార్కెట్లో మధ్యవర్తుల ఆధిపత్యం పత్తి రైతుల సమస్యలను మరింత పెంచుతున్నాయ. కపాస్ కిసాన్ యాప్ తో రైతులు ఇబ్బందులు... సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ ఇప్పుడు రైతులకు తలనొప్పిగా మారింది యాప్ సంకేతిక లోపాలు సర్వ సమస్యలు ఆధార్ భూమి లింకు ఎర్రర్స్ వల్ల పంట నమోదు కష్టతరం అవుతుంది. రైతుల ఆవేదన.... మొబైల్ యాప్ తెరుచుకోవడం లేదు తెరిచిన ఓటిపి రావడం లేదు పంట నా ఎవరికి అర్థం కాకుండా వదిలేస్తున్నారని తిరుమలయపాలెం మండలానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది రైతులు మొబైల్ యాప్ ను సరిగా వినియోగించుకోలేక మీ సేవ కేంద్రాలకు రైతు శాఖ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు కానీ అక్కడ కూడా సర్వర్ డౌన్ సమస్యతో పెద్ద క్యూలో నిలబడవలసి వస్తుందని రైతులు వాపోతున్నారు. సాంకేతిక లోపాలు వ్యవసాయ అధికారులని ర్లక్ష్యం.... రైతులు చెబుతున్నట్లుగా ఏఈవోలు, సంబంధిత సాంకేతిక సిబ్బంది యాప్ పై పూర్తి అవగాహన లేకపోవడంతో రైతులు సరైన మార్గదర్శకం ఇవ్వడం లేదు అదే సమయంలో పాత పంట రికార్డులు తొలగించకపోవడం వల్ల కొత్త పంటల అప్డేట్ కావడం లేదు.

## దళారుల దోపిడీకి బలైపోతున్న



## రైతులు....ఇప్పుడు

తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ ఇబ్బందులతో పంట నమోదు ఆలస్యం కావడంతో మార్కెట్కు తీసుకెళ్లలేక ఇటు మిల్లుకు తీసుకెళ్లలేక గ్రామాలలో తిరిగి వ్యాపారం చేస్తున్న దళారులకు పత్తి అమ్మవలసి వస్తుంది. పంట అకాల వర్షం కారణంగా, కొనుగోలు కేంద్రాలు తెరుచుకునేసరికి రికార్డులు లేకపోవడం రైతులను ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది, ఈ పరిస్థితిని దళారులు వాడుకుంటూ తక్కువ ధరకే ప్రతి కొనుగోలు చేస్తున్నారు గ్రామాలలో

## ప్రభుత్వానికి రైతుల విజ్ఞప్తి

కపాస్ కిసాన్ యాపు లోపాలు వెంటనే సరి చేయాలి ఆన్లైన్ పంట నమోదు ప్రక్రియ సులభతరం చేసి ప్రతి మండలంలో ప్రత్యేక సాంకేతిక బృందం ఉండాలి అని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. పత్తి రైతుల కష్టాలు యాప్ స్క్రీన్ కి పరిమితం కాకుండా వాస్తవ జీవితంలోకి పెద్ద నష్టాలుగా మారుతున్నాయి. ప్రభుత్వాలు పత్తి రైతుల సమస్యలను సాంకేతికత పేరుతో మరింత సంక్లిష్టం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# మానవత్వంతో తోడు తోపుడు బండి స్వచ్ఛంద సంస్థ

- వృద్ధులకు చలికాలంలో వెచ్చని రగ్గుల పంపిణీ..



**కల్లూరు నవంబర్ 8 ప్రజాజ్యోతి :** కల్లూరు పట్టణం తోపుడు బండి స్వచ్ఛంద సంస్థ మానవతా తత్వానికి ప్రతిబింబం గా నిలబడి ఎల్లప్పుడూ మన చేతులు సహాయం చేయాలి మన హృదయం మానవత్వం చూపాలి అనే స్ఫూర్తితో సంస్థ వ్యవస్థాపకులు స్వర్గీయ సాదిక్ ఆలీ ఆత్మీయ సహచరరాలు ఉష సాదిక్ ఆలీ ఆధ్వర్యంలో చలి కాలం చలి తీవ్రత పెరుగుతున్న తరుణంలో పేదలు, వృద్ధులు, అనాధలకు, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ఓ మనిషికి ఒక దుప్పటి అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మానవ సేవ మార్గంలో రంగారెడ్డి జిల్లా అమంగల్ వాసి చంద్రమోహన్ దాత సహాయం ప్రోత్సాహంతో మానవతా దృక్పథంతో పేదలకు రక్షణ కల్పించాలని ఆలోచనతో కల్లూరు మున్సిపాలిటీ పరిధి అంబేద్కర్ నగర్ మరియు ముత్యాల అమ్మవారి వీధి లోని నిరుపేదలకు వితంతువులకు అనాధలకు దుప్పట్లు వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉష సాదిక్ ఆలీ మాట్లాడుతూ ఇది కేవలం సేవా కార్యక్రమమే కాదు తోపుడు బండి సాదిక్ ఆలీ మానవతా తత్వానికి ప్రతిబింబం ఆయన స్ఫూర్తితో నిరంతరం మానవ సేవ మార్గంలో తోపుడు బండి ముందుకు కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కుటుంబ సభ్యులు దయ్యాల కిషోర్ దత్, శ్యామల, నసీర్, మేరీ గోల్డ్, వేణులు పాల్గొన్నారు.

# మీనవోలు లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినవేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల పరిధిలోని మీనవోలు గ్రామంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేమిరెడ్డి అనురాధ, ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మీనవోలు సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూదన్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షులు షేక్ జానీ బాషా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావూరి రాంబాబు బలుసు అనిల్ ముక్కర సందీప్ రెడ్డి మారాపోగు జమలయ్య మరియు షేక్ రజియా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నంద్రు బాబు రావు,సోషల్ మీడియా ఇంచార్జి షేక్ ఉద్దండు సాహెబ్,గ్రామ కాంగ్రెస్ నాయకులు మన్నే బుల్లియ్య, షేక్. మదర్ సాహెబ్, షేక్ ఖాసీం సాహెబ్, షేక్ రాజా సాహెబ్, షేక్ ఫరూక్, షేక్ ఇస్మాయిల్, కటరపు వెంకటేశ్వర్లు, మిద్దె నాగరాజు,కుడుముల శ్రీనివాస రెడ్డి, రెగడప రవి, మేకల రాంబాబు, మేకల గోపి, షేక్ బడేమియా,చిన్న రోసిరెడ్డి,జిడుగు అంజి,రెగడప శ్రీను గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# భీమవరం వాసికి కోట్ల రూపాయలు లాటరీ



**వేంసూరు :నవంబర్ 8 ప్రజా జ్యోతి** వేంసూరు మండలంలో భీమవరం గ్రామానికి చెందిన బొల్లా అనిల్ కుమార్ కు దుబాయ్ లో నిర్వహించిన లాటరీ లో 240 కోట్లు గెలుచుకున్నారు తన తల్లి పుట్టినరోజు తేదీ గల నెంబర్ తో ఉన్న లాటరీ టికెట్ కొనటం వలన తనకు కోట్ల రూపాయలు వచ్చాయని అనిల్ తన తల్లిమీద ఉన్న ప్రేమను చాటుకున్నారు ఏదిఏమైనా రాత్రి రాత్రికి జాక్ పాట్ కొట్టేసాడు

# టెట్ మినహాయింపుకై విద్య హక్కు చట్టం నిబంధన 23ని సవరించాలి

- టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్







**మధిర ప్రజా జ్యోతి** ఎంతో ఒత్తిడిని జయించి ఉద్యోగులుగా ఉపాధ్యాయులుగా నియామకమై దశాబ్దాల కాలం పాటు సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం అలసత్యం వహిస్తున్నదని ఇది సరికాదని తక్షణమే అప్పు చేసిన ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీవీఎం జిహెచ్ఎస్ మధిర కేంద్రంగా సంఘ మండల అధ్యక్షులు బండారు నాగరాజు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకట్ మరియు జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ లు మాట్లాడుతూ కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన 8 వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు పిఆర్సి, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల పాలిటిక్స్ శాపంగా మారాయి అన్నారు. ఈ సందర్భంగా ఐటీ స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యకు చట్టంలోని సెక్షన్ 23 సవరింపై మార్గం అని అందుకే కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్ లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయటం జరుగుతున్నదని అన్నారు. విద్యారంగా అభివృద్ధి పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ రకమైన వైఖరి సరికాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, అనుమోలు కోటేశ్వరరావు, గూగులోత్ రామకృష్ణ ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద రావు, పూర్వ జిల్లా కార్యదర్శి ఆర్ లక్ష్మణరావు, టాప్రా నాయకులు మీరా ఖాన్ బొబ్బిళ్ళ పాటి రమేష్ బాబు లంక నాగేశ్వరరావు కమిటీ సభ్యులు మరియు మధిర మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.